# పచ్చని వాతావరణం కోసం.....
# పర్యావరణంలో పాల్పంచుకుందాం.

**పంచాయతీ కార్యాలయ గ్రామ సభలో...ఎంపీడీవో కమలా భాయ్ పిలుపు.**


గోరంట్ల జూన్ 5 సీమ వార్త.






గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో కమల బాయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మేజర్ పంచాయతీ ఈవో సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ పటం కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ నాగరాజు తదితరుల నేతృతంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కమల భాయ్ మాట్లాడుతూచెట్ల యొక్క ప్రాముఖ్యత వాటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి, కళ్యాణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది సుధాకర్, ఆదినారాయణ, గణేష్, చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.


సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
శనివారం 6 జూన్ 2026

# 159 ప్రాంతాల్లో... వన్ డే లో
# 50 వేల మొక్కలకు జీవం!

గోరంట్లలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో కలెక్టర్.

జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం.

గోరంట్ల లో మొక్కలు నాటిన....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్.

పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, ఎంపీడీవో కమల బాయి

గోరంట్ల జూన్ 5:సీమ వార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోరంట్ల పట్టణం లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహ ప్రాంగణంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, హరిత వాతావరణాన్ని పెంపొందించాలన్నారు, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంచడం. సంక్షేమ వసతి గృహాలను పచ్చదనంతో కూడిన మోడర్న్ వసతి గృహాలుగా తీర్చిదిద్దాల న్నారు. - మిగతా3లో





# ప్రజలే భాగస్వాములైతే...
# తాడిపత్రి "పచ్చ"బడుతుంది..!!

"పరిశుభ్రతలో తాడిపత్రి ఆదర్శం" - జేసీ ప్రభాకర్ రెడ్డి

టిడ్కో కాలనీలో వందల మొక్కలు నాటిన మున్సిపాలిటీ



# సీమ వార్త సమాజానికి రక్షణ..!!

సీమ వార్త కార్యాలయాన్ని సందర్శించిన... పారిశ్రామికవేత్త సుదర్శన్ శర్మ.







గోరంట్ల జులై 05 సీమ వార్త.

స్వార్థపరుల చేతిలో కలుషితమవుతున్న సమాజానికి రక్షణగా సీమ వార్త దినపత్రిక నిలవాలని పారిశ్రామికవేత్త, శివరాం ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్ శర్మ ఆకాంక్షించారు. గోరంట్ల పట్టణంలోని సీమ వార్త దినపత్రిక ప్రింటింగ్ ఎడిషన్ మరియు ఈ వార్త న్యూస్ ఛానల్ నూతన కార్యాలయాన్ని సుదర్శన్ శర్మ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త సుదర్శన్ శర్మ ను సీమ వార్తాపత్రిక ఎడిటర్ డాక్టర్ ఈశ్వరయ్య ఘనంగా సత్కరించారు. అనంతరం సుదర్శన్ శర్మ ఈశ్వరయ్యను పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ లేని విధంగా మారుమూల ప్రాంతమైన గోరంట్ల మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో పేపర్ ప్రింటింగ్ ప్రారంభించడం ఈ ప్రాంత వాసులకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 159 ప్రాంతాల్లో... వన్ డే లో 50 వేల మొక్కలకు జీవం..!!

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి జి. రెడ్డి బాలాజీ, జిల్లా షెడ్యూల్డ్ తెగల సంక్షేమ అధికారి మోహనరామ్, పి.డి. డ్వామా విజయ్ ప్రసాద్, ఎంపిడిఓ కమలా బాయి, ఏ పి ఓ నాగిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కన్వా ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ కీర్తన, కార్యదర్శి సంజయ్ కుమార్ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహులు, కాచికుంట వెంకటేష్, ఈ సి గంగప్ప, టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి,జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు నిమ్మల శ్రీధర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా వ్యాప్తంగా...**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈరోజు భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.పుట్టపర్తి హెడ్‌క్వార్టర్స్ పరిధిలోని ఎద్దులకొండ వద్ద నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు కలిసి సుమారు 500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ 350 నుండి 400 మొక్కలను నాటారు.జిల్లా వ్యాప్తంగా 159 ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి, నర్సరీల నుండి దాదాపు 40,000 మొక్కలను తరలించి నాటడం జరిగింది.ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో 10,000 పండ్ల మరియు ఇతర మొక్కలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.సామాజిక వన విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు 40,000 సీడ్ బాల్స్ (విత్తన బంతులను) ఎద్దులకొండ పరిసర ప్రాంతాల్లో విస్తరించడం జరిగింది.రాష్ట్రంలో 2047 నాటికి భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కల నాటకం, సంరక్షణలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో 2030 నాటికి 33 శాతం పచ్చదనాన్ని సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఆ లక్ష్య సాధనకు ప్రజలందరూ సహకరించాలని సామాజిక వన విభాగం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీ జి. శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం సామాజిక వన విభాగం నర్సరీలలో 17 లక్షల మొక్కలు ప్రజలకు పంపిణీ చేయుటకు సిద్ధంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకొని శ్రీ సత్యసాయి జిల్లాను హరిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.జిల్లాలో పచ్చదనాన్ని మరింత పెంపొందించేందుకు వీబీజీ పథకం ద్వారా సుమారు 60 లక్షల మొక్కలను పెంచే కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. “ప్రతి ఇంటికి ఒక చెట్టు”, బ్లాక్ ప్లాంటేషన్లు, అవెన్యూ ప్లాంటేషన్లు మరియు ఇతర హరిత కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా సామాజిక వన విభాగం ఆధ్వర్యంలో 5 లక్షల సీడ్ బాల్స్ తయారీ లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఇందులో వేప, వెదురు, రేల, చింత, శ్రీగంధం, రేగు, వెలగ, మారేడు, సీతాఫలం, ఉసిరి, మేడి, జువ్వి, రావి, మర్రి, నేరేడు తదితర వృక్ష జాతుల విత్తనాలతో సీడ్ బాల్స్ తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు.”వృక్షో రక్షతి రక్షితః -- చెట్లను రక్షిస్తే చెట్లు మనలను రక్షిస్తాయి” అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డిఎఫ్ఓ చక్రపాని,డివిజన్ అటవీ అధికారి శ్రీనివాసులు,డిఆర్‌డిఎ పిడి నరసయ్య,డిడబ్ల్యుఎంఏ పిడి విజయ్ ప్రసాద్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా
# మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అర్బన్ ఆక్సిజన్ పార్క్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ కె.హైమావతి,సిపి రష్మీ పెరుమాళ్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఎఫ్ఓ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధరిపల్లి చంద్రం,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.... .పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్టు విలువ తెలుసా అనే పోస్టర్ ఆవిష్కరించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం లాంచనంగా ప్రారంభించాం. ప్రపంచమే కుగ్రామంగా మారుతున్న వేళ పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటాలిమొక్కలు నాటడం కార్యక్రమంగా కాదు మన జీవితంలో భాగస్వామ్యం కావాలి.హుస్నాబాద్ నియోజకవర్గం లో 280 మహిళా సంఘాలకు 13 రకాల వస్తువులు గవర్నర్ గారి చేత మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.500 హోటల్స్ కి గ్లాస్ లు పంపిణీ చేశాం హుస్నాబాద్ మున్సిపాలిటీ,సూర్యాపేట తో కలిసి అవార్డు తీసుకుంటుందిదిల్లీలో కాలుష్యంతో నివసించే పరిస్థితి లేదు.తెలంగాణ లో అలాంటి పరిస్తితి రాకుండా ముఖ్యమంత్రి ఈవి పాలసీ తీసుకొచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సున్నా టాక్స్ అమలు చేస్తున్నాం.మొక్కలు నాటడానికి అన్ని గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాంప్రజలందరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి.




ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా అటవీ శాఖ అధికారి సంధ్యారాణి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, స్థానిక సర్పంచ్ బాలరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో నకిలీ వైద్యుడి క్లినిక్ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడి



**హనుమకొండ** హనుమకొండ జిల్లా యేనుగులగడ్డ ఇంద్రానగర్‌లో నకిలీ వైద్యుడి క్లినిక్‌పై డీసీఏ అధికారుల దాడి.బత్తుల రాజు కుమార్ అనే వ్యక్తి సరైన అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తింపు.ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు. మొత్తం 41 రకాల మందులు, అందులో 35 రకాల ఇన్‌స్టిట్యూషనల్ సప్లై మందులు గుర్తింపు.యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు,నొప్పి నివారణ మందులు,ఐవీ ఫ్లూయిడ్స్, బీపీ మందులు స్వాధీనం. స్వాధీనం చేసుకున్న మందుల విలువ సుమారు రూ.10,000.క్లినిక్‌లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ల వినియోగం ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని డీసీఏ హెచ్చరిక. మందుల నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపిన అధికారులు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీఏ వెల్లడించింది.లైసెన్స్ లేని వ్యక్తులు, క్వాక్‌లకు మందులు సరఫరా చేసే డీలర్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక.

## వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ లతో: జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం




**సిద్దిపేట :** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఫార్మసీ రిజిస్ట్రీ రోజు వారి టార్గెట్ పెట్టుకుని పూర్తి చెయ్యాలని ఏఈ ఓలను, ఫార్మసీ రిజిస్ట్రీ మానిటర్ చెయ్యాలని ఏఓ, ఏడి ఏ లను ఆదేశించారు. ఫార్మసీ రిజిస్ట్రీ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏఓ పరిధిలోనీ సీడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో 50 శాతం సన్న వడ్లు అమ్మేలాగా చూడాలని సన్న వడ్లను పెద్ద ఎత్తున ప్రమోట్ చెయ్యాలని ఆదేశించారు. గ్రామ సభలో రైతు సభలో సన్న వడ్లు పండించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.ప్రతి సారి వరి సాగు ఒక్కటే పండించడం ద్వారా భూమి సారం తగ్గుతుందని పంట మార్పిడి వైపు ప్రతి రైతు ఆలోచన చెయ్యాలని, వాణిజ్య పంటలు, చిరు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులను ప్రేరేపించాలని, తద్వారా రైతులు లాభం పొందడమే కాకుండా భూమి సారవంతంగా ఉంటుందని తెలిపారు

## వినుకొండ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

**హైదరాబాద్ :** వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫేక్ జీవోల వ్యవహారంలో గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఆయన తమిళనాడులోని కాంచీపురంలో తలదాచుకున్నట్లు అందిన పక్కా సమాచారంతో సైబరాబాద్ స్పెషల్ టీమ్ అక్కడికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకుంది. అనంతరం హైదరాబాద్‌కు తరలించి, వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కీలక నేత ఇలా పక్క రాష్ట్రంలో దొరకడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన గండిపేట పరిధిలో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బొల్లా బ్రహ్మనాయుడు అండ్ గ్యాంగ్ స్కెచ్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు , ల్యాండ్ డాక్యుమెంట్లను సృష్టించి ఈ ల్యాండ్ కబ్జాకు తెరలేపారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈ 10 ఎకరాల భూమి విలువ దాదాపు రూ. 1,500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఇంత భారీ మొత్తంలో నకిలీ పత్రాలతో ల్యాండ్ గ్రాబింగ్‌కు పాల్పడటం సైబరాబాద్ పరిధిలోనే అతిపెద్ద భూకుంభకోణాలలో ఒకటిగా నిలిచిందిగండిపేట భూమికి సంబంధించిన నకిలీ దస్తావేజుల వ్యవహారంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణలోనే బొల్లా బ్రహ్మనాయుడు ప్రధాన సూత్రధారి అని తేలడంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తన కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యారు. అయితే సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆయనను కాంచీపురంలో ట్రేస్ అవుట్ చేసి అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదువుతున్న తరుణంలో, ఇప్పుడు తెలంగాణలో కూడా కబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కావడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వినుకొండ నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న బ్రహ్మనాయుడు.. హైదరాబాద్‌లో ఇంతటి భారీ ల్యాండ్ స్కామ్‌కు పాల్పడ్డారనే వార్త వినుకొండ స్థానిక పాలిటిక్స్‌ను కూడా షేక్ చేస్తోంది. ఈ

## ప్రజలే భాగస్వాములైతే...
## తాడిపత్రి “పచ్చ”బడుతుంది..!!



తాడిపత్రి జూన్ 5 సీమ వార్త

లప్రజల భాగస్వామ్యంతోనే తాడిపత్రిని హరిత, పరిశుభ్ర పట్టణంగా తీర్చిద్దవచ్చని మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. “పరిశుభ్రత, హరితాభివృద్ధిలో తాడిపత్రి ఆదర్శ మున్సిపాలిటీగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధించింది” అని జేసీ ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. పట్టణాన్ని అందమైన, సుస్థిర నగరంగా మార్చే బాధ్యత ప్రతి పౌరుడిదీ అని పిలుపునిచ్చారు.మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ర్యాలీతో అవగాహన అశోక్ పిల్లర్ నుంచి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాల్గొన్నవారు పర్యావరణ పరిరక్షణ, పారిశు ధ్యం, వ్యర్థాల నిర్వహణ, స్థిరమైన జీవన విధానాలపై ప్లకార్డులు ప్రదర్శించారు.

టిడ్కోలో వృక్షారోపణ

అనంతరం వేగంగా అభివృద్ధి చెందుతున్న టిడ్కో గృహ సముదాయంలో వృక్షారోపణ చేపట్టారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వందలాది మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రజలే భాగస్వాములైతే తాడిపత్రి మరింత పచ్చబడి, పరిశుభ్రంగా ఉంటుందనే సందేశంతో ఈ వేడుకలు ముగిశాయి.

## ప్రజలే మనకు దేవుళ్లు..!!

....లిప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు,.

...ప్రతి అర్జీకీ తక్షణ పరిష్కారం చూపండిలి

....ప్రజా గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి







**పుట్టపర్తి, :జూన్ 5లి సీమ వార్త** ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలే మనకు దేవుళ్లని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు .పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు క్రవారం అధికారులతో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుమారు 26 మంది ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. ప్రతి సమస్యను ఓపికగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్ట సవరణ కోసం కేంద్రంపై ఒత్తిడి రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలి...

- ఎస్టియు జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్.....

నంబులపూలకుంట, కదిరి:జూన్ 5 (సీమవార్త ):





ఇన్ సర్వీస్ టీచర్లను స్టేట్ నుండి మినహాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011కు ముందు నియమితులై ఐదు సంవత్సరాలకు పైన సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. 2028 ఆగస్టు లోపు టెట్ పాస్ కాని ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపబడతారని సుప్రీంకోర్టు తెలిపిన నేపథ్యంలో తక్షణం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విద్యాహక్కు చట్టం సవరణ చేయాలని తెలిపారు. వేలాదిమంది ఇన్ సర్వీస్ టీచర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పై విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23 (1) శీతాకాల పార్లమెంట్ సమావేశాల నందు బిల్లు ప్రవేశపెట్టి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్ట సవరణ జరిగే లోపు మద్య మార్గంగా వివిధ రాష్ట్రాలలో ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సంవత్సరానికి మూడు దఫాలుగా టెట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అర్హత మార్కులను విషయంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఇదివరకే తగ్గించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర పరిధిలో కూడా టెట్ పరీక్ష అర్హత మార్కులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సబ్జెక్టు టీచర్లుకు సంబంధించి నిర్వహిస్తున్న పేపర్ 2 పరీక్ష విధానంలో మార్పులు తీసుకొచ్చి ఉపాధ్యాయుడు బోధిస్తున్న సబ్జెక్టుకు సంబంధించి వెయిటేజ్ పెంచి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ సర్వీస్ టీచర్ల విషయంలో టెట్ పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఆంజనేయులు జిల్లా కార్యదర్శి వీర మహేశ్వర ,ఎన్వీఎన్ ప్రసాద్, నాయకులు జగదీష్ ధనంజయ రెడ్డి,, తిరుమల ప్రసాద్, హనుమంత రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాసులు, ఆనంద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# “మొక్కలు నాటాము కానీ నీళ్లు ఇవ్వలేదు”

- రాయలసీమలో కోట్ల మొక్కల దుస్థితిపై నాగార్జున రెడ్డి ఆగ్రహం
- తుంగభద్ర-కృష్ణా నదులపై జాతీయ ప్రాజెక్టు ఎందుకు లేదు?



**తాడిపత్రి జూన్ 5 సీమ వార్త:** పర్యావరణ దినోత్సవం పేరుతో, నాయకులు-అధికారులు వచ్చిన సమయంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాయలసీమలో తరతరాలుగా మొక్కలు నాటుతున్నాము కానీ, ఆ మొక్కలు బతికాయా చచ్చాయా అని పర్యవేక్షణ లేదని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలో మొక్కలు చనిపోవడానికి ప్రధాన కారణం నీళ్లు లేకపోవడమేనని అధికారులు ఏ రోజైనా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రతి గుడ్ ఇయర్‌లో ఉప్పొంగి పారి వృధాగా సముద్రంలో కలిసిపోతున్న తుంగభద్ర, కృష్ణా నదుల వరద నీటిని రాయలసీమలో నాటిన మొక్కల సంరక్షణకు ఎందుకు వాడడం లేదని నిలదీశారు. కర్ణాటకలో అప్పర్ భద్రకు ఎన్డిఏ ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టు ఇస్తే, కోస్తాలో పోలవరాన్ని యూపిఏ ప్రభుత్వం విభజన చట్టంలో చేర్చితే, దేశంలోనే అతి తక్కువ వర్షపాతం ఉన్న రాయలసీమలో తుంగభద్ర-కృష్ణా నదులపై జాతీయ ప్రాజెక్టు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. కృష్ణానదితో తుంగభద్ర, వేదవతి, పెన్నా, చిత్రావతి, పాపాఘ్ని నదులను అనుసంధానం చేసి గ్రావిటీతో రాయలసీమ పశ్చిమ ప్రాంతానికి ప్రతి గుడ్ ఇయర్‌లో వరద నీరు ఇచ్చే నిర్దిష్ట ప్రణాళికను కేంద్రం దగ్గర రాష్ట్ర పాలకులు, అధికారులు ఎందుకు ఉంచడం లేదని డిమాండ్ చేశారు. “పర్యావరణ దినోత్సవం అంటే మొక్కలు నాటడమే కాదు. మొక్కలు నాటిన ప్రాంతంలో నీళ్లు ఉన్నాయా లేదా అనే ఇంగిత జ్ఞానం కూడా ఉండాలి” అని నాగార్జున రెడ్డి సోషల్ మీడియా ద్వారా తెలిపారు. రాయలసీమకు తరతరాలుగా మొక్కలు నాటడం పేరుతో జరుగుతున్న మోసాన్ని, దోపిడీని అధికారులు, పాలకుల దృష్టికి తీసుకొచ్చారు.

# యోగాంధ్ర ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమీక్ష

లేపాక్షి జూన్ 5 సీమ వార్త :





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేప ట్టిన “యోగాంధ్ర” కార్యక్రమ ప్రారం భోత్సవాన్ని ఈ నెల 07న ఉదయం లేపాక్షి లోని శ్రీవీరభద్రస్వామి దేవాలయం ముందు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పా ట్లపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ లేపాక్షిలోని కార్యక్రమ ప్రాంగణా న్ని స్వయంగా పరిశీ లించారు. యోగాంధ్ర ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి సంబం ధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళా సంఘాల సభ్యులు, యోగా సాధకులు, శిక్షణ పొందిన యోగా మాస్టర్లు పెద్ద సంఖ్య లో పాల్గొననున్నారని అధికారులుతెలిపారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా వేదిక నిర్మా ణం, కూర్చోవడానికి ఏర్పాట్లు, తాగునీరు, పారిశు ధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సౌకర్యాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించారు. అలాగే కార్యక్రమం విజయవంతం కావ డానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, యోగా యొక్క ప్రాము ఖ్యతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అధిక సంఖ్యలో ప్రజల భాగస్వా మ్యాన్ని నిర్ధారిం చాలని ఆదేశించారు. లేపాక్షి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్య తకు తగిన విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధి కారులకుసూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు సంబం ధించిన కార్యాచరణ ప్రణాళిక, శాఖల వారీ బాధ్యతలు, ప్రజల రాకపోకలు, భద్రతా చర్యలు, యోగా ప్రదర్శనలు, శిక్షణ పొందిన యోగా మాస్టర్ల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చిం చారు. జూన్ 7న నిర్వహించనున్న యోగాంధ్ర ప్రారం భోత్సవ కార్యక్రమం లో ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు యోగా ఆసక్తి గల ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ), డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, ఎంపీడీఓ లేపాక్షి నరసింహమూర్తి, తహసీల్దార్ లేపాక్షి సౌజన్య లక్ష్మి, గ్రామ కార్యదర్శి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొ న్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను ముంద స్తుగా పూర్తి చేయ నున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

## ఆదర్శ విద్యాసంస్థల్లో...ఎస్ ఎస్ ఎస్ క్యాంపు.

గోరంట్ల జూన్ 05 సీమ వార్త



స్థానిక ఎస్వీవిఎం డిగ్రీ కళాశాల మరియు శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలు సంయుక్తంగా పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఆవరణలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మరియు శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ భక్తవత్సలం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ ల ఆధ్వర్యంలో మొక్కలు నాట్టడం జరిగింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకూడదంటే మొక్కలు విరివిగా నాటి వాటి కాపాడాలని, పచ్చదనం పెంచండి భూతాపాన్ని తగ్గించండి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటూ ముందుకు వెళ్తే ఈ భూమిపై జీవరాసులు మనుగడ సాగిస్తాయని మొక్కలను ఎక్కువగా పెంచడం వలన వాతావరణం సమతుల్యత చెంది వర్షాలు సకాలంలో వస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జునీద్ బాషా, కవితమ్మ, ఉష, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఎన్.పి.కుంటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు...

నంబులపూలకుంట:జూన్ 5 (సీమవార్త):



నంబులపులకుంటలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రిహానా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతి సంరక్షణ, పర్యావరణ సమతుల్యత, కాలుష్య నివారణ, వృక్ష సంపద పెంపుదల, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై ఉపాధ్యాయులు వివరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, చెట్ల పెంపకం ద్వారా భూమిని మరింత పచ్చదనంతో నింపాలని సూచించారు. ప్రిన్సిపాల్ రిహానా మాట్లాడుతూ, “పర్యావరణాన్ని కాపాడటం ద్వారా మాత్రమే భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని” పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల సిబ్బంది పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తూ, ప్రకృతిని కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత ఎంపీడీవో అంజనప్ప



నల్లమాడ:జూన్05(సీమ వార్త ):

ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో అంజనప్ప సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిధిలోని గోపేపల్లి గ్రామంలోని సచివాలయం, శివాలయం వద్ద అధికారులు కలిసి వివిధ రకాలైన 100 పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను పెంచే అలవాటు చేసుకోవాలని, మొక్కల నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. దీంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్లు పెంపకాన్ని ప్రోత్సహించడం, ఇంధన పొదుపు, కాలుష్య నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజినప్ప, ఏపీడి రమేష్ బాబు, ఏపీవో రఘునాథ్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తేజశ్వని, ఈసీ శ్రీనివాసులు రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ వీర మోహన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## “స్వచ్ఛమైన ఆక్సిజన్ సైలెంట్ కిల్లర్‌గా మారింది”

- పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు జీరో నాలెడ్జ్ - V.R. రామిరెడ్డి ఆవేదన
- పాఠశాలల్లో పర్యావరణ పాఠ్యాంశం తప్పనిసరి చేయాలి



**తాడిపత్రి జూన్ 5 సీమ వార్త :** ప్రతి సంవత్సరం జూన్ 5న ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినంగా ప్రకటించడం మానవాళి మనుగడకు శుభపరిణామమని వైసీపీ మాజీ సమన్వయకర్త V.R. రామిరెడ్డి అన్నారు. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన ఆక్సిజన్ మారిన జీవన పరిస్థితుల కారణంగా కాలుష్యంగా, విష వాయువులుగా మారి సైలెంట్ కిల్లర్‌గా మానవ ఆయుష్షుపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి రోజుకు 378 లీటర్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ వినియోగిస్తాడని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలు జీరో నాలెడ్జ్‌తో వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వాలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వ్యవస్థలు ఏర్పాటు చేసి యంత్రాంగాన్ని నియమించినా ఫలితం శూన్యంగా ఉందని విమర్శించారు. కాలుష్య నివారణకు ప్రతి పాఠశాలలో విధిగా పర్యావరణ పరిరక్షణ పాఠ్యాంశం ఏర్పాటు చేసి సమాజానికి అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు కూడా ఉద్యమాలు చేపట్టి కాలుష్య నివారణకు కంకణం కట్టుకోవాలన్నారు. సమాజం మేల్కొనకపోతే రాబోయే రోజుల్లో మానవ మనుగడకే పెద్ద ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు.

## రోడ్డు పక్కన రాళ్ల కుప్పలు... ప్రమాదాలు వస్తేనే కళ్లు తెరుస్తారా?

- తాడిపత్రి-నంద్యాల రహదారిని ఆక్రమించిన నాపరా మాఫియా
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల నిర్లక్ష్యం



తాడిపత్రి జూన్ 5 సీమ వార్త :

తాడిపత్రి నుండి నంద్యాలకు వెళ్లే జాతీయ రహదారి పక్కన నాపరాల పరిశ్రమల వ్యర్థాలను కుప్పలు కుప్పలుగా పడేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కిలోమీటర్ల మేర రహదారిని ఆక్రమించి పడేసిన స్లాబ్ ముక్కలు, రాతి శకలాలు టైం బాంబుల్లా మారాయి. రాత్రికి లైట్లు లేవు, రిఫ్లెక్టర్లు లేవు, బారికేడ్లు లేవు. ద్విచక్ర వాహనదారుడు గుద్దుకుని చస్తేనేనా అధికారులకు కళ్లు తెరుచుకునేది? నాపరా మాఫియా ఇష్టారీతిన వ్యర్థాలు డంప్ చేస్తుంటే ఆర్ అండ్ బి , కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడి కళ్లు మూసుకున్నారా? “ఆదామారిస్తే అంతే సంగతులు” అనే సామెతను నిజం చేసేందుకు కుట్ర చేస్తున్నారా? ప్రమాదం జరిగి శవాలు పడిన తర్వాత స్పందించడం కాదు... వెంటనే స్పందించి వ్యర్థాలు తొలగించి, అక్రమంగా డంప్ చేసిన పరిశ్రమలపై కేసులు పెట్టి సీజ్ చేయాలి. లేకుంటే ప్రజలే రోడ్డెక్కి ధర్నాలు చేస్తారు. అధికారులారా... మేల్కొనండి. ప్రజల ప్రాణాలు చవకబారు కావు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి జూన్ 05 ( సీమ వార్త )



యాడికి మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో చింతలాయపల్లె గ్రామానికి చెందిన పప్పు పుల్లన్న ఆరవ వర్ధంతి సందర్భంగా శు క్రవారం కుటుంబ సభ్యులు అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ పరిమి కృష్ణవేణి తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పప్పు పుల్లన్న కుటుంబ సభ్యులను ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన భార్య నారాయణమ్మ, కుమారులు శేఖర్ నరసింహ, ధనాంజనేయులు, కుమార్తె లక్ష్మీదేవి, అల్లుడు మాదన పుల్లయ్య, కోడళ్ళు కమల, కుమారి, మనవళ్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, భువనేశ్వర్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## పిల్లల మనోవికాసానికి ఎఐ తోడు

**- అంగన్వాడీ పిల్లల్లో లోపాల గుర్తింపుకు కృత్రిమ మేధస్సు**

**తాడిపత్రిలో సీడీపీవో సాజిదా బేగం ఆధ్వర్యంలో శిక్షణ**

**తాడిపత్రి జూన్ 5 సీమ వార్త :**

అంగన్వాడీ కేంద్రాల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి లోపాలను త్వరగా గుర్తించేందుకు కృత్రిమ మేధస్సు - ఎఐ వినియోగాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఎస్. సాజిదా బేగం తెలిపారు. శుక్రవారం తాడిపత్రి సంజీవ్ నగర్ 15వ వార్డులోని ఉన్నత పాఠశాలలో సీడీపీవో సాజిదా బేగం అధ్యక్షతన అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఎఐ సహాయంతో పిల్లల ఎదుగుదలను ఎలా మానిటర్ చేయాలి, ఏ లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌కు రిఫర్ చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు సుమన్, హుక్, సూపర్వైజర్లు ఉమాదేవి, రామలక్ష్మి, నాగేశ్వరి, విజయకుమారి, షంషాద్ బేగం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమయానికి లోపాలను గుర్తించడం ద్వారా పిల్లల మనోవికాసానికి, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఎఐ ఎంతో దోహదం చేస్తుందని సాజిదా బేగం పేర్కొన్నారు.

## గర్భిణీ మహిళల ఆకలి తీర్చడం నా పూర్వజన్మ పుణ్యమే

**- ఆలయ కమిటీ చైర్మన్**



**లేపాక్షి జూన్ 5 సీమ వార్త :**

ప్రతి శుక్రవారం మా తల్లి ఆశీస్సులతో గర్భవతుల ఆకలి తీర్చడం నా పూర్వజన్మ పుణ్యమే అని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్, రామామణి చారిట బుల్ ట్రస్ట్ అధ్యక్షులు, సామాజిలా సేవకులు కరణం రమానందం అన్నారు. శుక్రవారం లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భవతులకు, వారి సహాయకులకు 75 మందికి ఆయన పౌష్టికాహారం ఏర్పాటు చేయడం జరిగింది. మాతృమూర్తుల ఆకలి తీర్చడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు, ఆయన మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## మోడీ పిలుపుతో... అమ్మ పేరుతో ఒక మొక్క

**... పర్యావరణ దినోత్సవం లో బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.**

**గోరంట్ల జూన్ 5 సీమ వార్త.**




ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జీ పిలుపు తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని అమ్మ పేరుతో ఒక మొక్క అనే లక్ష్యంతో కార్యక్రమాలను నిర్వహించారు గోరంట మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ బృందం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్ ఆదేశాల మేరకు గోరంట్ల మండల శాఖ మరియు యువమోర్చ శాఖ ఆధ్వర్యంలో గుమ్మయ్యగారిపల్లి దగ్గర ఉన్న గోశాల ప్రాంతంలో నిర్వహించిన "అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొని, మా అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను నిర్వర్తించండి జరిగింది.

ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ మారెమ్మ దేవాలయ చైర్మన్ డాక్టర్ దేవి స్వామి సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్ షబ్బీర్ ముంతాజ్ రామాంజినమ్మ శాంతమ్మ సాయినాథరెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో.... ప్రాణాలు పోగొట్టుకున్న పాలిచ్చే ఆవు.

**గోరంట్ల జూన్ 5 సీమ వార్త.**



మండలంలోని మల్లాపల్లి పంచాయతీ పరిధి యం.కొత్తపల్లి గ్రామానికి చెందిన రెడ్డివేమారెడ్డి అనే రైతుకు చెందిన పాడి ఆవు శుక్రవారం విద్యుత్ ఘాతానికి మృతి చెందింది. చేనులో గడ్డి మేస్తూ పక్కనే ఉన్న కంచె లేకుండా.. కిందనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లడంతో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాలిచ్చే విలువైన ఆవు మృతి చెందడంతో రైతు వేదనకు గురయ్యాడు.

## ఆ నాలుగు గ్రామాల్లో... పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలు.

**....ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ అధ్వర్యం లో సేవా కార్యక్రమాలు.**

**గోరంట్ల జూన్ 5 సీమ వార్త.**




ఏకల్ గ్రామోత్తన్ ఫౌండెషన్ అధ్వర్యం గోరంట్ల కేంద్రంగా పదవతరగతి ఆపైన చదువుకున్న యువతి యువకులకు ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ అందిస్తోంది, పలు గ్రామాలలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, వర్మీకాంపోజ్ ఎరువు తయారీ విధానం ఈ సంస్థ నేర్పిస్తోంది, ఇందులో భాగంగానే శుక్రవారం గోరంట్ల, గుమ్మయ్య గారిపల్లి,యర్రయ్యగారిపల్లి, చుండూరువాండ్లపల్లి గ్రామాలలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. విధ్యార్థిని విధ్యార్థులతో చెట్లు నాటించడం. గ్రామ సమితి ద్వారా అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు జరిపారు. సంస్థ కోఆర్డినేటర్ గురివిరెడ్డి, కంప్యూటర్ శిక్షణా ట్రైనర్స్ శ్రీనాథ్ టైలరింగ్ శిక్షణా విభాగం సూపర్వైజర్ కవితమ్మ,మరియు స్టూడెంట్స్ తో బాటు కిసాన్ మిత్ర సాయినాథ్ రెడ్డి, నాగార్జున రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలి

**- ఓర్ఎస్ పాకెట్లు పంపిణీ**

**- పనులను పరిశీలించిన ఏపీ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప**

**ఓబులదేవరచెరువు (జూన్6)సీమవార్త:**

వెనకబడిన ప్రాంతంలో కరువు నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పనుల కూలీల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వాటి నివారణ కోసం కృషి చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కదిరప్ప డిమాండ్ చేశారు.ఓడిసి మండలంలో కరువు పనులు జరుగుతున్న ప్రాంతాలలో కదిరప్ప శుక్రవారం పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ సత్య సాయి జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు సక్రమంగా అమలు కాకపోవడంతో వేలాదిమంది కూలీలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలైన బెంగళూరు, హైదరాబాదు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. గ్రామీణ పేద ప్రజల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రాంజీ స్కీం పథకాన్ని రద్దు చేయాలని పనులు జరిగే ప్రతి ప్రదేశంలో కూలీలకు తాగునీరు,నీడ సౌకర్యం మెడికల్ కిట్,మజ్జిగ ప్యాకెట్లు,ఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవికాలంలో కూలీలకు వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.పని దినాలను పెంచాలన్నారు. కూలీలకు రోజుకు రూ. 700 వచ్చేలా చూడాలన్నారు.జాబ్ కార్డ్ కలిగిన ప్రతి వ్యక్తికి రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వీటితోపాటు ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించి తక్షణమే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకొని కార్మిక చట్టాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.కదిరప్ప వెంట బి హెచ్ఈ జిల్లా కార్యదర్శి అంజన్న బాబు,జిల్లా కోశాధికారి ఎల్వి రమణ, రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర ఆదినారాయణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# యోగాంధ్ర ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమీక్ష

**లేపాక్షి జూన్ 5 సీమ వార్త :**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేప ట్టిన "యోగాంధ్ర" కార్యక్రమ ప్రారం భోత్సవాన్ని ఈ నెల 07న ఉదయం లేపాక్షి లోని శ్రీవీరభద్రస్వామి దేవాలయం ముందు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పా ట్లపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ లేపాక్షిలోని కార్యక్రమ ప్రాంగణా న్ని స్వయంగా పరిశీ లించారు. యోగాంధ్ర ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి సంబం ధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళా సంఘాల సభ్యులు, యోగా సాధకులు, శిక్షణ పొందిన యోగా మాస్టర్లు పెద్ద సంఖ్య లో పాల్గొననున్నారని అధికారులుతెలిపారు.కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా వేదిక నిర్మా ణం, కూర్చోవడానికి ఏర్పాట్లు, తాగునీరు, పారిశు ద్ధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సౌకర్యాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించారు.

అలాగే కార్యక్రమం విజయవంతం కావ డానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని,యోగా యొక్క ప్రాము ఖ్యతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అధిక సంఖ్యలో ప్రజల భాగస్వా మ్యాన్ని నిర్ధారిం చాలని ఆదేశించారు. లేపాక్షి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్య తకు తగిన విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధి కారులకుసూచించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు సంబం ధించిన కార్యాచరణ ప్రణాళిక, శాఖల వారీ బాధ్యతలు, ప్రజల రాకపోకలు, భద్రతా చర్యలు, యోగా ప్రదర్శనలు, శిక్షణ పొందిన యోగా మాస్టర్ల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చిం చారు.జూన్ 7న నిర్వహించనున్న యోగాంధ్ర ప్రారం భోత్సవ కార్యక్రమం లో ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు యోగా ఆసక్తి గల ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ), డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, ఎంపీడీఓ లేపాక్షి నరసింహమూర్తి, తహసీల్దార్ లేపాక్షి సౌజన్య లక్ష్మి, గ్రామ కార్యదర్శి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొ న్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను ముంద స్తుగా పూర్తి చేయ నున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

# దత్తత గ్రామాల్లో "బెస్ట్ " గా హరిత భారత్.

**.....బెస్ట్ యూనివర్సిటీ లో ప్రపంచ పర్యావరణ వేడుకలు.**

**గోరంట్ల జూన్ 5 సీమ వార్త**






ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్, గౌనివారిపల్లి గ్రామ సచివాలయం, గౌనివారిపల్లి గ్రామం మరియు దత్తత తీసుకున్న మరో తొమ్మిది గ్రామాలలో ఎన్ఎస్ఎస్ హరిత భారత్ -- రైతులకు సాధికారత, ప్రకృతిని సుసంపన్నం చేయడం"అనే పేరుతో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయం, మరియు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడంలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్‌గోపాల్ మోపురి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సి. సురేష్ బాబు, శ్రీ వేణు గోపాల్, మరియు డాక్టర్ అనుహ్యలతో కలిసి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి శ్రీ సోమశేఖర్, గ్రామ సచివాలయం సిబ్బంది, రైతులు మరియు గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ అవగాహన ర్యాలీ, గ్రామ పరిశుభ్రతా కార్యక్రమం, ప్లాస్టిక్ రహిత గ్రామ అవగాహన కార్యక్రమం, మొక్కల పంపిణీ, మరియు వాతావరణ అనుకూల, సుస్థిర వ్యవసాయంపై రైతు-శాస్త్రవేత్తల సమావేశం వంటి పలు కార్యక్రమాలు జరిగాయి. రైతులలో పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి వర్మీకంపోస్టింగ్ మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శనలు కూడా నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో మరియు దీర్ఘకాలిక ఆహార భద్రతను నిర్ధారించడంలో పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, నీటి వనరుల నిర్వహణ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను విశ్వవిద్యాలయ బృందం నొక్కి చెప్పింది. పర్యావరణ బాధ్యతాయుతమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, సహజ వనరుల పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని రైతులను ప్రోత్సహించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పాల్గొన్న వారందరిచేత సుస్థిరత ప్రతిజ్ఞ చేయించారు.సుస్థిర గ్రామీణాభివృద్ధికి దోహదపడే ప్రభావవంతమైన పర్యావరణ మరియు రైతు-కేంద్రీకృత కార్యక్రమాలను నిర్వహించినందుకు బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యొక్క ఎన్ఎస్ఎస్ విభాగాన్ని చైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా అభినందించారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, గ్రామ భాగస్వాములు కనబరిచిన అంకితభావంతో కూడిన కృషిని ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్ ప్రశంసించారు. పర్యావరణ బాధ్యతను పెంపొందించడం లోనూ, విజ్ఞానాన్ని పంచుకోవడం, సుస్థిర పద్ధతుల ద్వారా రైతులకు మద్దతు ఇవ్వడంలోనూ విద్యాసంస్థల కీలక పాత్రను నొక్కిచెబుతూ, ఈ కార్యక్రమం సామాజిక భాగస్వామ్యానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె. నాగజ్యోతి కొనియాడారు. సమాజానికి, ప్రకృతికి ప్రయోజనం చేకూర్చే అర్థవంతమైన పర్యావరణ, రైతు-కేంద్రీకృత కార్యక్రమాలను నిర్వహించినందుకు బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ మరియు దాని ఎన్ఎస్ఎస్ యూనిట్ చేసిన కృషిని గ్రామ సమాజం ప్రశంసించింది. ఈ కార్యక్రమం సామాజిక భాగస్వామ్యాన్ని విజయవంతంగా బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ సమాజాలలో పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించింది."ఎన్ఎస్ఎస్ హరిత భారత్ -- రైతులకు సాధికారత, ప్రకృతికి సుసంపన్నం" అనే ఈ కార్యక్రమం, మరింత పచ్చని మరియు సుస్థిరమైన భవిష్యత్తు కోసం విద్యార్థులు, రైతులు మరియు స్థానిక సమాజాన్ని ఒక ఉమ్మడి నిబద్ధతతో అనుసంధానించడానికి ఒక సమర్థవంతమైన వేదికగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.

## కాపునాడు అధ్యక్షులుగా శేషయ్య.

**.... శ్రీకృష్ణదేవరాయల జయంతి ని ప్రభుత్వమే నిర్వహించాలి.**

**చెన్నేకొత్తపల్లి జూన్ 05 సీమ వార్త.**

కాపునాడు చెన్నైకొత్తపల్లి మండలం అధ్యక్షునిగా శేషయ్య ను నియమిస్తూ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ రాయలసీమ ఇంచార్జ్ పూల పాండురంగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు అధిక సీట్లకు కృషి చేస్తానని వారందరి గెలిపించుకుంటామని శ్రీకృష్ణదేవరాయల జయంతి ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేద విద్యార్థుల చదువు కోసం ఆదుకుంటామని బలిజల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన చెన్నైకొత్తపల్లి మండలం బలిజ బాంధవులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ఓటు కీలకమే... బలంగా పని చేద్దాం.

.....ఎస్ఐఆర్ ని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలి

.... 8 పంచాయితీ ల క్యాడర్ తో... మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.

గోరంట్ల జూన్ 05 సీమ వార్త.

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రతి ఓటు కీలకమైనని క్యాడర్ బలంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 8 పంచాయతీల లోని వివిధ హోదాలోని కేడర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల అధ్యక్షులు,నాయకులు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు,తో ఎస్ఐఆర్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశాలను సూచించారు. ప్రతి ఓటు కీలకమే క్షేత్రస్థాయిలో బలంగా పని చేయాలన్న బాలకృష్ణ చౌదరి.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరు సీరియస్ గా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఈనెల 15వ తేది నుంచి చేపట్టబోతోందని కావున క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని వివరించారు. ఎస్ఐఆర్ జరుగుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే మనకు సంబంధించిన ఓట్లు పోయే ప్రమాదం ఉందన్నారు. ఓట్ల ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోందని తెలిపారు. ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించడం రాజకీయ పార్టీగా మన ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకమని అన్నారు. గడిచిన ఎన్నికల్లో పని చేసిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా మనం పని చేయాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వం కీ చెందిన వివిధ హోదాలకీ చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కృత్రిమ మేధస్సు తో... నవ చేతన మైలురాళ్లు.

.... హై స్కూల్ బాలికలకు ఏఐపై అవగాహన కల్పించిన ఐసిడిఎస్.

.... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు... హాజరైన ఎంపీడీవో కమల భాయి.

గోరంట్ల జులై 5 సీమ వార్త.

గోరంట్ల మండలం లోని అంగన్వాడి కార్యకర్తలకు పిల్లలకోసం ఏ ఐ ఆధారిత బాల్య ప్రారంభ అభివృద్ధి స్క్రీనింగ్ కోసం నవచేతన యాప్ పైన శిక్షణా కార్యక్రమం.గోరంట్ల మండలం లోని అంగన్వాడి కార్యకర్తలకు గోరంట్ల పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలో నవచేతన యాప్ పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఎంపిడిఓ కమలాబాయి .ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ట్రైనర్లు గా హాజరు అయిన డాక్టర్ శృతి , ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగరాణి ,మంజుల . పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆధునిక కృత్రిమ మేధ (ఎఐ) సాంకేతికత ను ఉపయోగించి నవచేతన అనే యాప్ ద్వారా చిన్నారుల అభివృద్ధి మైలురాళ్ల లో ఏవైనా ఆలస్యాలు ఉంటే వాటిని సరియైన సమయం లో గుర్తించి, చిన్నారుల్లో అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఈ నవచేతన యాప్ ను ఉపయోగించడానికి గోరంట్ల మండలం లోని అంగన్వాడి కార్యకర్తలకు మూడు గ్రూప్ లు గా విభజించి, మూడు రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శిక్షణా కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన తో ప్రారంబించారు . ఈ సందర్భంగా ఎంపిడిఓ కమలాబాయి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు ఈ శిక్షణను బాగా వినియోగించుకొని నవచేతన యాప్ ఉపయోగించి పిల్లలలో ఆరోగ్య స్థితిని గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ శృతి పిల్లలలో సాధారణంగా వచ్చే వ్యాధులు , పిల్లలలో మైలురాళ్ల పై శిక్షణను ఇచ్చారు . ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగరాణి ,మంజుల పిల్లల అభివృద్ధి గురించి , నవచేతన యాప్ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.





# శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో మానవతా సేవా కార్యక్రమం

డాక్టర్ బి. దేవిరాజు స్వామి చేతుల మీదుగా వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ

గోరంట్ల జూన్ 5 సీమ వార్త.

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో మానవతా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణంలో డాక్టర్ బి. దేవిరాజ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోరంట్లకు చెందినఉపాధ్యాయురాలు షబానా పాల్గొని తమ సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పేద మరియు వృద్ధులకు సహాయపడే ఉద్దేశంతో 12 మంది వృద్ధులకు ఉచిత కంటి అద్దాల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అనేక మంది వృద్ధులు కంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి తోడ్పాటు అందించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ బి. దేవిరాజ్ స్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే పేద మరియు నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులకు కంటి చూపు సమస్యలు అధికంగా ఉంటాయని, సరైన సమయంలో కంటి అద్దాలు అందించడం ద్వారా వారి దైనందిన జీవితంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని తెలిపారు.

ఉపాధ్యాయురాలు షబానా మాట్లాడుతూ సేవ చేయడం ద్వారా లభించే సంతృప్తి అమూల్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజ సేవను కొనసాగిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారేమ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, రామ్మోహన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.



# పర్యావరణ అవగాహన సదస్సు సందర్భంగా రక్తదాన శిబిరం

యాడికి 05 జూన్ ( సీమ వార్త )

మండల కేంద్రమైన యాడికిలో 'మే ఐ హెల్ప్ యు' ఫౌండేషన్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థల (ఎన్జీవో) సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన సదస్సు అత్యంత విజయవంతంగా జరిగింది. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నిర్వహించిన ఈ సదస్సుతో పాటు ప్రత్యేకంగా రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్థానిక యువకులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఎన్జీవో సంస్థల ప్రతినిధులు పండ్ల మొక్కలను బహుమతిగా పంపిణీ చేసి అభినందించారు. ఒకవైపు ప్రాణదాతలుగా నిలుస్తూనే, మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పూనుకోవడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వినూత్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోర్తి రుద్రం నాయుడు, జుటూరు రజాక్, అమలినేని కులశేఖర్, దానిని నరసింహ చౌదరి,'మే ఐ హెల్ప్ యు' ఫౌండేషన్ అధ్యక్షుడు బండారు బాలకృష్ణ, రెయిన్బో ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు కే. శారద, దివ్య ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు బండారు ధనుంజయ, అమృత ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, హర్షిని ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు కాయపాటి నరేష్ యాదవ్, మేఘన ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు పటాన్ ఫరూక్,నాగలక్ష్మి, రామేశ్వరయ్య ఆచారి, రాఘవ ఆచారి, ఫాతిమా, శైలజ, సావిత్రి, రజియా తదితర ఎన్జీవో ప్రతినిధులతో పాటు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...



## .వైఎస్ఆర్సిపి నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.

ధర్మవరం జూన్ 5 సీమ వార్త;



ధర్మవరం పట్టణములోని పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు అనారోగ్యంగా ఉండటంతో సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే కేసిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇందులో సిద్దయ్య గుట్టకు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రమాదవశాత్తు గాయపడడంతో, ఓదార్పు చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ కేతా లోకేష్ అనారోగ్యంతో బాధపడుతున్న వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా శివరామ నగర్ ఓ చెందిన చందమూరి రాజగోపాల రెడ్డి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం....

వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం.....



నంబులపూలకుంట: జూన్ 5 (సీమవార్త):

నంబులపూలకుంట మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించారని ఆరోపిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు్. వా జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కదిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బియస్. మక్బూల్ అన్న, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డెప్ప గారి రమేష్ రెడ్డి అధ్యక్షతన, ఎన్.పి.కుంట మండల కన్వీనర్ రంగారెడ్డి, టీ. జగదీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే రెండేళ్లు గడిచినా వాటిలో చాలా వరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేద వర్గాల సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

అనంతరం పార్టీ శ్రేణులు నిరసన నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొలగల్లు లో పోలీసులపై దాడి: నిందితుడిని అరెస్టు చేయడానికి వెళ్ళిన సిబ్బందిపై కర్రలు, రాడ్లతో దాడి

బళ్లారి, జూన్ 5 సీమవార్త:



జిల్లాలోని రూరల్ హోబ్లీ పరిధిలోని కోలగల్లు గ్రామంలో నిందితుడిని అరెస్టు చేయడానికి వెళ్ళిన పోలీసు సిబ్బందిపై కొందరు వ్యక్తులు కర్రలు మరియు రాడ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసు సిబ్బంది గాయపడగా, వారిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. చెరువు మట్టి అక్రమ రవాణాకు సంబంధించిన కేసులో ప్రధాన నిందితుడైన అనిల్‌ను అరెస్టు చేసేందుకు సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సిబ్బంది వీరేష్ మరియు పాండు ఆ గ్రామానికి వెళ్లారు. నిందితుడిని అదుపులోకి తీసుకుంటున్న సమయంలో కొందరు వ్యక్తులు జోక్యం చేసుకుని ఆ చర్యకు ఆటంకం కలిగించారని ఆరోపణలు ఉన్నాయి.

అనంతరం, కొంతమంది మహిళలు మరియు పురుషులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారిన సమయంలో, పోలీస్ కానిస్టేబుల్ వీరేష్ బాబుపై కర్రలు మరియు రాడ్లతో దాడి జరిగినట్లు సమాచారం. ఈ దాడిలో ఆయన కంటితో సహా శరీరంలోని పలు భాగాలకు గాయాలయ్యాయి; మరొక సిబ్బందికి కూడా గాయాలయ్యాయి.

గాయపడిన వారిని చికిత్స కోసం వెంటనే బళ్లారిలోని బిమ్స్ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయం అయి ఉంటే పరిస్థితి విషమించే అవకాశం ఉండేదని వైద్యుల ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది.

ఈ ఘటనకు సంబంధించి సుమారు పది మందిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం మరియు దాడి చేయడం వంటి అభియోగాలపై దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు.

పోలీసులపై జరిగిన ఈ దాడి ఘటన ప్రజల్లో ఆందోళన కలిగించింది. జిల్లాలో మట్టి, ఇసుక మరియు కంకర అక్రమ రవాణాపై సంబంధిత శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది.

## పర్యావరణం పెంపొందించడం అందరి బాధ్యత... ఎంపీడీవో..

మొక్కలు నాటిన అధికారులు..

గాండ్లపెంట, జూన్ 5 సీమవార్త....



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ముఖ్యంగా పర్యావరణాన్ని పెంపొందించినప్పుడే కాలుష్య నివారణ తగ్గుతుందన్నారు. కావున ఈ దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచేందుక నడుం బిగించాలని కోరారు. అనంతరం మండల కేంద్రానికి సమీపంలోని సంపద కేంద్రం వద్ద పచ్చని మొక్కలు నాటి నీరు పోశారు. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో కూడా నాయకులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, స్థానిక నాయకులు ఆనంద్, అక్రం భాష, లక్ష్మీ నర్సారెడ్డి, సికిందర్ గ్రామ కార్యదర్శులు శివ మూర్తి, సయ్యద్ భాష, అమరేశ్వరి, వసుంధర, వసంత రెడ్డి, సాధిక్ భాష, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

యాడికి 05 జూన్ ( సీమ వార్త )



యాడికి మండలం కేంద్ర కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు గారు, ఆయన భార్య ఎంపీపీ ఉమాదేవి ,వారి కుమారుడు బొంబాయి ఉపేంద్ర నాయుడు, కోడలు సుభాషిని మొదటి పెళ్లి రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు, నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీటీసీ సభ్యులు గొడ్డుమర్రి రామ్మోహన్, ధుద్ వలి, వినయ్ చౌదరి , చాంద్ భాషా,మణికంఠ, హరీష్, నితిన్ ,శ్రవణ్, పాల్గొన్నారు. ఆశ్రమంలో ఉంటున్న పెద్దలతో పాటు ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్ గారు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఆశీర్వదించి, కుటుంబమం తటికి ధన్యవాదాలు తెలిపారు

## గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



యాడికి 05 జూన్ ( సీమ వార్త )

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఇన్చార్జి శ్రీ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ గారి మరియు వీ౹హా అనంతపురం జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ గారి సూచన మేరకు యాడికి మండల పర్యటనలో భాగంగా నగరూరు గ్రామంలో పర్యటించడం జరిగింది.
MRPS మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ మాట్లాడుతూ.. ఈనెల 25 నుంచి జూలై 7 వరకు 40 రోజులు పాటు గ్రామాల్లో మాదిగ పల్లెల్లో మాదిగకు చదువు యొక్క ఆవశ్యకత చదువుకునే అవకాశాల వైపు మళ్ళించడం వీ౹హా ఉద్యమంలోకి నూతన నాయకులు చదువుకున్న విద్యార్థులు తీసుకోవడం అదేవిధంగా 32వ వీ౹హా ఆవిర్భవ దినోత్సవం జూలై 7న ఘనంగా ప్రతి పల్లెలో పండగ వాతావరణం కల్పించే విధంగా నిర్వహించాలని ప్రధానమైన అంశాలతో ప్రతి గ్రామంలో మాదిగ జాతిని చైతన్యం చేసి చదువుకునే అవకాశాల వైపు మళ్ళించాలని ఉద్యోగాల వైపు మళ్లించాలని పిలుపునివ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ,MRPS మండల అధ్యక్షులు, పాతకుట్ల బాలు మాదిగ అధికార ప్రతినిధి, చిటికెల చిరంజీవి మాదిగ, MRPS సీనియర్ నాయకులు ఓబులు మాదిగ , పెద్దిరాజు మాదిగ (ట్టు), శివ మాదిగ, నాగరాజు మాదిగ రామ్మోహన్ మాదిగ , శ్రీరాములు మాదిగ, పుల్లయ్య మాదిగ, మంజునాథ మాదిగ మరియు, విద్యార్థులు పాల్గొన్నారు

## చోరీ కేసుల్లో ఇద్దరు దొంగల.పట్టివేత; రూ.16.80 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం

బళ్లారి, జూన్ 5సీమవార్త:



కౌల్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పలు దొంగతనాల కేసులను ఛేదించడంలో బళ్లారి పోలీసులు సఫలీకృతులయ్యారు. ఈ క్రమంలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, సుమారు రూ.16.80 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. కౌల్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నంబర్ 115/2026 కేసు దర్యాప్తులో భాగంగా, జనకుంట తండా గ్రామానికి చెందిన అనిల్ కుమార్ నాయక్ మరియు మల్లికార్జున నాయక్ (అలియాస్ లంబాని మల్లి)లను పోలీసులు అరెస్టు చేసి విచారించారు. విచారణలో, కౌల్ బజార్ పోలీస్ స్టేషన్లో నమోదైన పలు దొంగతనాల కేసులలో తమ ప్రమేయం ఉన్నట్లు నిందితులు అంగీకరించారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నిందితుల నుండి 159 గ్రాముల బంగారం ఆభరణాలు, 350 గ్రాముల వెండి ఆభరణాలు మరియు రూ. 20 వేల నగదుతో సహా మొత్తం రూ. 16.80 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బళ్లారి సిటీ సబ్-డివిజన్ డీఎస్పీ గోవిందరాజు వి. పర్యవేక్షణలో, కౌల్ బజార్ పోలీస్ స్టేషన్ పీఐ షణ్ముఖప్ప జి.ఆర్., పీఎస్ఐ లారెన్స్, తేజో వికాస్ మరియు సిబ్బందితో కూడిన బృందం ఈ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించింది. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, వారిని జ్యూడీషియల్ కస్టడీకి తరలించారు. కౌల్ బజార్ పోలీసుల ఈ పనితీరును ప్రజలు అభినందించారు.

## ప్రజలకు పోలీసు వ్యవస్థ పై విశ్వాసం పెరిగేలా స్నేహపూర్వకంగా వ్యవహరించండి.

ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

ధర్మవరం జూన్ 05 సీమ వార్త ;





ప్రజలకు పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా స్నేహపూర్వకంగా పోలీసులు వ్యవహరించాలని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లో వారు సందర్శించి, పరిశీలించారు. చట్టము, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది అందిస్తున్న సేవలను వారు అభినందించారు. తదుపరి పోలీస్ స్టేషన్లోని సౌకర్యాలను పరిశీలించారు ప్రజల ఫిర్యాదులను ఎలా స్వీకరిస్తున్నారు? వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు? శాంతి భద్రతల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలతో సిఐ, ఎస్సై లతో సమీక్షను నిర్వహించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో మరింత వేగము, పారదర్శకతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్, రూరల్ సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

--450 గ్రాముల గంజాయి స్వాధీనం

--మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు

కళ్యాణదుర్గం, జూన్ 5 సీమవార్త




కళ్యాణదుర్గం పట్టణ పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాలు, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు, కంబదూరు రోడ్డులోని స్పైస్ అవెన్యూ రెస్టారెంట్ సమీపంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో పట్టణ సీఐ హరినాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా గంజాయి విక్రయిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎరుకల అన్వేష్ (23)ను అదుపులోకి తీసుకు న్నారు. ప్రస్తుతం అతడు కళ్యాణదుర్గం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని రెవెన్యూ అధికారుల సమక్షంలో స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయ స్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. యువతపై మాదకద్రవ్యాల ప్రభావం ఆందోళనకరం.ఇటీవలి కాలంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు అక్రమ వ్యాపారులు మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణల్లో వెలుగులోకి వస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ అక్రమ రవాణా, విక్రయాలపై దాడులు నిర్వహిస్తోంది. ప్రజల సహకారం అవసరం. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రజల పాత్ర కూడా కీలకమని పోలీసులు పేర్కొన్నారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి విక్రయం, రవాణా, నిల్వ లేదా వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ అరెస్టుతో కళ్యాణదుర్గం ప్రాంతంలో మాదకద్రవ్యాల విక్ర యాలపై పోలీసులు మరింత నిఘా పెంచినట్లు స్పష్టమవుతోంది. ప్రజల సహకారంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు కొనసాగ నున్నాయి.

# బళ్లారిలో ఘోర రోడ్డు ప్రమాదం:






లారీ ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి

బళ్లారి, జూన్ 5సీమవార్త: శుక్రవారం ఉదయం నగరంలోని మోతి సర్కిల్ ప్రాంతంలో ఉన్న బసవేశ్వర విగ్రహం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మోటార్ బైక్ నడుపుతున్న యువకుడు ఆక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని జోల్దరాశి గ్రామానికి చెందిన వీరేష్ (28)గా గుర్తించారు. అతను తన బైక్పై వెళ్తుండగా జ+12దీఖీ9703 నంబర్ గల లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనంతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం, మృతదేహాన్ని పోస్ట్మార్టం కోసం బిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన గురించి తెలియగానే మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో కొంతసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. దీనిపై స్పందించిన ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ రుద్రప్ప, నగరంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, వాహనదారులు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. మరణించిన బైక్ స్వారు హెల్మెట్ ధరించలేదని సమాచారం అందిందని, ప్రజలు రోడ్డు భద్రతపై మరింత అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ ఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది మరియు పరారీలో ఉన్న లారీ డ్రైవర్ను పట్టుకోవడానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.

# ఓట్లు మావి -- సీట్లు మీవా, బహుజనుల రాజకీయ సాధికారతే బీఎస్పీ లక్ష్యం.

బీఎస్ పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్.

ధర్మవరం జూన్ 5 సీమ వార్త ;



కూటమి ప్రభుత్వ నాయకులపై బీఎస్పీ నేతలు తీవ్రంగా విమర్శించారు. సందర్భంగా పట్టణములోని ఆర్ సి జి మాల్ లో బహుజన సమాజ్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా ముఖ్య నాయకులతో సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కూటమి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి నూతన జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నూతన జిల్లా కమిటీ,అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్,ఉపాధ్యక్షుడు: హనుమంతు,ప్రధాన కార్యదర్శి: వాల్మీకి ప్రసాద్,కార్యదర్శి: ఖాదర్ బాషా,జిల్లా ఇంచార్జ్: సుబ్బారాయుడు కోశాధికారి: ఇందీవర్.ఈసీ సభ్యులు: భూక్యా దేశ్ నాయక్, అక్కిం నవీన్ కుమార్, నరసింహమూర్తి, నరసప్ప, సురేంద్ర నాయుడు కమిటీ ఎంపిక చేసిన జరిగిందన్నారు..అనంతరం రాష్ట్ర కార్యదర్శి అంపావతి గోవిందు, వాల్మీకి ప్రసాద్, ఖాదర్ బాషా మాట్లాడుతూ, రెండేళ్ల కూటమి పాలనలో విద్య, వైద్యం, రైతాంగ రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ఎన్నికల హామీలు అమలు కాలేదని ఆరోపించారు. బీసీలు, దళితులు, మైనారిటీలకు న్యాయం జరగడం లేదన్నారు."ఓట్లు మావి -- సీట్లు మీవా?" అనే పరిస్థితి రాష్ట్రంలో కొనసాగుతోందని, బహుజన వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీయేనని పేర్కొన్నారు. జూన్ నెల 11న అనంతపురంలో జరిగే బీఎస్పీ జోనల్ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ హాజరవుతున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, బండి ఆదినారాయణ, అబజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం: బళ్లారిలో 5 వేలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లాధికారి నాగేంద్ర ప్రసాద్

బళ్లారి, జూన్5 సీమవార్త:





ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖ, కె.ఎం.ఆర్.సి, అటవీ శాఖల సహకారంతో నగరంలోని ప్రభుత్వ ఐ టి ఐ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ నాగేంద్ర ప్రసాద్ కె. భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మొక్కలు నాటి, వాటికి నీరు పోసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది బళ్లారి నగరంలో మొత్తం 5,000 మొక్కలు నాటాలనే బృహత్తర లక్ష్యాన్ని అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు.
బళ్లారి నగరంలోని ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు మనం అందించగలిగే అత్యుత్తమ కానుక పర్యావరణ పరిరక్షణేనని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో, రేడియో పార్క్ ప్రాంతంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఆవరణలో ప్రముఖులు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ డి. పెన్నెకర్, బళ్లారి జోన్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ కె.ఎన్. బసవరాజ, సీనియర్ కార్యకర్త ఎస్.ఆర్. హిరేమఠ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి రాజ్యసభ సీటు కేటాయించాలని ప్రత్యేక పూజలు



**మడకశిర జూన్ 5 సీమ వార్త** :నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం లోని తుమ్ముల మరమ్మ దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన మడకశిర ముద్దు బిడ్డ గుండుమల తిప్పేస్వామి కి రాజ్యసభ సీటు రావాలని శ్రీ తుమ్ముల మరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మరియు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగల్ విండో అధ్యక్షులు మర్దన కుంటప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, క్లస్టర్ ఇన్చార్జులు బాలేపల్లి రాజు, చంద్రశేఖర్ యాదవ్, కరికెర రవి స్వామి, జానీ, న్యాయవాది శివకుమార్, గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనారు..

# అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం....

- సమగ్ర అభివృద్ధిపై శిక్షణ...
- పిల్లల ఎదుగుదలపై శ్రద్ధ వహించండి.
- ఎల్ఈడి ద్వారా కార్యకర్తలకు అవగాహన ..

గాండ్లపెంట, జూన్,5 సీమ వార్త....

0-3 సంవత్సరాల లోపు ఉన్నటువంటి చిన్నారుల సమగ్ర ఎదుగుదలపై శుక్రవారం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమగ్ర అభివృద్ధిపై స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన సమగ్ర అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యాధికారి మారుతీ మహేశ్వర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మౌలాబి లు పాల్గొన్నారు. ముఖ్యంగా అంగన్వాడి సెంటర్లలోని మూడు సంవత్సరాల లోపు చిన్నారుల పట్ల కార్యకర్తలు వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల ఎదుగుదల తదితర విషయాలపై ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈనెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవచేతన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలకు 9సార్లు స్క్రీనింగ్ చేయాలన్నారు. కావున చిన్నారుల ఎదుగుదలే లక్ష్యంగా పెట్టుకుని కార్యకర్తలు వారి ఎదుగుదలకు దోహదపడాలని ప్రభుత్వ వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తద్వారా ఈ దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మౌలాబి, ఆస్పత్రి సిబ్బంది విజయ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పచ్చదనం, పరిరక్షణ అందరి బాధ్యత.

- ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్.

ధర్మవరం జూన్ 05 సీమ వార్త;

ధర్మవరం నియోజకవర్గంలో పచ్చదనం, పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ధర్మారం ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పర్యటనలో భాగంగా ఎన్డీఏ కార్యాలయము నుంచి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా, అదేవిధంగా ఇంధనం పొదుపులో భాగంగా మంత్రితో పాటు ఎన్డీఏ నాయకులు సైకిల్ పై ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ వరకు రావడం జరిగింది. తదుపరి బస్టాండ్ ఆవరణంలో తమ మాతృమూర్తి నాగుబాయ్ పేరిట మొక్క నాటి నియోజకవర్గంలో పచ్చని విప్లవానికి వారు శ్రీకారం చుట్టారు. తదుపరి డిపో మేనేజర్ సత్యనారాయణ తో పాటు పలువురు అధికారులు కూడా పదుల సంఖ్యలో మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడమే లక్ష్యం అని తెలిపారు. ధర్మవరంలో పదివేల మొక్కలను అటవీశాఖ విభాగం ద్వారా, మున్సిపాలిటీ సమన్వయంతో నియోజకవర్గంలో మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. ఇందనశీ పొదుపులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైకిల్ ప్రయాణాన్ని స్ఫూర్తిగా తీసుకొని వాహన ఖర్చులు తగ్గించి ఇంధనాన్ని పొదుపు చేయాలని తెలిపారు. అంతేకాకుండా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో 25 వేల మందితో భారీ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణాన్ని రక్షిద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ను నిర్మిద్దాం అన్న నినాదం మారు మోగింది. తదుపరి మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ నగర్ 33 వ వార్డులో 17.86 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ డ్రైవ్ పనులను మంత్రి ప్రారంభించారు. తదుపరి వారు మాట్లాడుతూ, పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల దైనందిన అవసరాలకు అనుగుణంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమములో భాగంగా ఈ పనులను చేపట్టామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ ప్రాజెక్టు ద్వారా శివరాం నగర్ లోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వము కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సైకిల్ తొక్కండి అన్న సందేశంతో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం, ఇందల వీడియో గాని నియంత్రించడం, ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం లక్ష్యంగానే ఈ సైకిల్ ర్యాలీని కూడా నిర్వహించామని వారు స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా ప్రజలందరూ ప్రకృతి పరిరక్షణ పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేసుకొని మాతృభూమి పట్ల మొక్కలను నాటి సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం, హరిత భూమిని అందించాలంటే విస్తృత స్థాయిలో మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది, ఎన్డీఏ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.





# కే శివరంలో కూటమి నాయకులు విశేష పూజలు

అమరాపురం జూన్ 5 సీమవార్త

మండల పరిధిలోని కే శివరం గ్రామంలో కూటమి పార్టీల నాయకులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి రాజ్యసభ టికెట్ రావాలని కోరుతూ శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పేలుబండ రామన్న, మల్లికార్జునప్ప, డీలర్ రమేష్, ప్రభాకర్, గుజ్జారప్ప, జనసేన యువ నాయకుడు శివకుమార్ టిడిపి నాయకులు ఈశ్వరప్ప, నరేష్, నగేష్ లతోపాటు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండల వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో, మసీదుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విశేష పూజలను నిర్వహించారు. అమరాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిడిపి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, డైరెక్టర్ దాదు, మాజీ డీలర్ సిద్దేశ్వరప్ప, క్లస్టర్ కోకన్వీనర్ చెన్నప్ప తదితరులు పూజలు నిర్వహించారు, కనిమే మారమ్మ దేవాలయంలో ఆలదపల్లి మాజీ సర్పంచ్ పాండురంగప్ప, మాజీ ఎంపిటిసి నరసింహప్ప, పంచాయతీ కన్వీనర్ ఎంజారప్ప పి ఆర్ నరసింహమూర్తి చంద్రప్ప తదితరులు విశేష పూజలు నిర్వహించారు. కాడ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, రామ్మూర్తిలు విశేష పూజలు నిర్వహించారు. దేవగనపల్లి గ్రామం చౌడేశ్వరి దేవాలయంలోమండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, టిడిపి యువ నాయకుడు టైలర్ రామాంజనేయులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విశేష పూజలు నిర్వహించారు. బసవనపల్లి మహాలక్ష్మి దేవాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు పరమేశ్వరప్ప ఉపర్లపల్లి శివకుమార్, పంచాయతీ టిడిపి కన్వీనర్ చంద్రనాయక్ తదితరులు విశేష పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ గుండుమల తిప్పే స్వామికి రాజ్యసభ పదవి రావాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు



## ప్రజలకు అందుబాటులో ఉండేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాము :ఎమ్ ల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్ జూన్ 05 సీమా వార్త

గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గారు ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ నారాయణస్వామి గారి తో కలిసి స్థానిక గుంతకల్లు పట్టణం ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు తమకు ఏదైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో తనకు తెలియజేస్తే మీ సమస్య పరిస్కారం చేస్తామని ఇక్కడే తీరే సమస్య అయితే వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు,దీర్ఘ కాలిక సమస్యలను పార్టీ ఆఫీస్ కి పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రతి వారం నిర్వహిస్తామని కచ్చితంగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## వైయస్సార్సీపి నాయకుడి మృతి పట్ల సంతాపం



మడకశిర జూన్ 5 సీమ వార్త

మండల పరిధిలోని జిల్లెడగుంట గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు రఘు తండ్రి శ్రీరామప్ప శుక్రవారం మృతి చెందారు. విషయము తెలుసుకున్న వెంటనే వైఎస్ఆర్సిపి నాయకులు, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి వారితో పాటు రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా మాజీ సోషల్ మీడియా కో కన్వీనర్ రాజశేఖర్, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణా రెడ్డి, పంచాయతీ రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మి నారాయణ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, హరేసముద్రం లక్ష్మీనారాయణ, విశ్వనాథ్ గౌడ్, శ్రీనివాస రెడ్డి,కృష్ణారెడ్డి, హనుమంతు, మారుతి, కృష్ణ, నరసింహప్ప, మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై నివాళులర్పించారు.

## పదవ తరగతిలో టాప్ 3 లో వచ్చిన ముగ్గురికి రూ.25లు.

:-యువ నాయకుడు బి కే సాయి కళ్యాణ్.





పెనుకొండ జూన్ 05సీమవార్త.

పట్టణంలో ని గోల్డెన్ ఎంపైర్ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం 2026లో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థుల కు అంబేద్కర్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి కుమారుడు లియువ నాయకుడు బి కే సాయి కళ్యాణ్ మరియు అల్లుడు శశిభూషణ్ పటేల్ ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సాయి కళ్యాణ్ మాట్లాడుతూ మీ ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఎంతో కీలకం మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది ఒక్క చదువు మాత్రమే అందుకే పెద్దలుగురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః అంటూ గురువును దైవంతో సమానంగా చూస్తారు మిమ్మల్ని చూస్తుంటే నేను పదవ తరగతి చదివిన రోజులు గుర్తుకువస్తున్నాయి, ఈ జనరేషన్లో పిల్లలకు మొబైల్ ఒక వ్యసనంగా మారుతుంది అందులో మంచి ఎంత ఉంటుందో చెడు కూడా అంతే ఉంటుంది అంతే కాకుండా ఇటీవల వచ్చిన. ఏఐ నీ జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.మీరు కూడా ఉన్నతమైన మార్గాలలో నడిచి మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు సన్మానం చేసి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. వచ్చే విధ్యా సంవత్సరం లో నియోజకవర్గం లో10వ తరగతి లో టాఫ్ వచ్చిన విద్యార్థులకు రూ. 25లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సైకిల్ మీద ప్రయాణించిన మార్కెట్ యాడ్ చైర్మన్

మడకశిర, జూన్ 5 సీమ వార్త


ప్రపంచ పర్యావనం దినోత్సవం సందర్భంగా ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశంతో, శుక్రవారం సైకిల్ మీద ప్రయాణం చేసి ఎంపీడీఓ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి చెట్లు నాటిన మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి ఎస్ గురుమూర్తి. .



## సత్య సాయి జిల్లాలో వైకాపా తరపున పదవులు పొందిన వారికి ధన్యవాదాలు

సత్యసాయి జిల్లా మడకశిర జూన్ 5 సీమ వార్త

సత్యసాయి జిల్లా లో పదవులు పొందిన జిల్లా , మండల తాలూకా పట్టణ అనుబంధ విభాగాలకు ఎన్నికైన నాయకులకు ప్రతి ఒక్కరిగా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఇదే రెట్టింపు ఉత్సాహంతో ప్రతి ఒక్కరు 2029లో జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకొని ఈరాలక్కప్ప ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నాను. అని తెలిపారు. అంతేకాక ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళుతూ ఎప్పటికప్పుడు తమ పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రభుత్వము ప్రస్తుతం జరుగుతున్న వివరాలను ప్రజల్లోకి తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## రాగుల కొనుగోలు కేంద్రం ప్రారంభం.



పెనుకొండ జూన్ 5సీమవార్త.

పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో శుక్రవారం మంత్రి సవితమ్మ సూచనల మేరకు ప్రభుత్వం రాగుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగులు పండించిన రైతులు మార్కెట్ యార్డ్ కు తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం అమ్ము కోవాలని సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 4886 లు గా ఉందన్నారు. కార్యక్రమం లో ఏఓ చందన, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మాజీ జడ్పీటీసీ నారాయణ స్వామి, కన్వీనర్ లు శ్రీరాంయాదవ్, దండు ఈశ్వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామక్రిష్టప్ప, కురుబవాండ్లపల్లి సోమశేఖర్, గోపాల్, రమణమ్మ, త్రివేంద్ర, బీజేపీ రామకృష్ణ, సూర్యనారాయణ రెడ్డి,లక్ష్మీ నారాయణ రెడ్డి, సీఈఓ హరి, నరసింహులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు

మడకశిర జూన్ 5 సీమ వార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని రోళ్ళా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మడకశిర మార్కెట్ యాడ్ చైర్మన్ బి ఎస్ గురుమూర్తి చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు., ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశంతో, సైకిల్ మీద ప్రయాణం చేసి ఎంపీడీఓ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి చెట్లు నాటటం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుమ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో ఓబులప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ గౌడనహళ్లి నరసింహ.

మడకశిర జూన్ 5 సీమ వార్త



సత్యసాయి జిల్లా వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా గౌడనహళ్లి నరసింహ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు బిఉష శ్రీ చరణ్కి, మడకశిర వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప కి, రాష్ట్ర టి జే ఆర్ సుధాకర్ బాబు కు , రాష్ట్ర ఎస్ఇసి మెంబెర్ బిగోవర్ధన్ రెడ్డిబికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని,మడకశిర వైస్సార్సీపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప అడుగుజాడల్లో నడుస్తానని ఎల్లవేళలా అండగా ఉంటానని 2029లో జగన్మోహన్ రెడ్డి కి ముఖ్యమంత్రి అయ్యేవరకు కృషి చేస్తానని తెలియజేస్ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ . నరసింహ తెలిపారు.

## ఒక చెట్టు నాటు, తరాలకు తోడ్పడు

**హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ**

**నేషనల్ చైర్మన్ నందం నరసింహారావు జన్మదినం సందర్భంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు**

తాడిపత్రి జూన్ 5 సీమ వార్త :



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, సంస్థ నేషనల్ చైర్మన్ నందం నరసింహారావు గారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.
ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సద్వినియోగం, భూమి ఉష్ణోగ్రత పెరుగుదలను నియంత్రించడం.
చెట్లు గాలిని శుద్ధి చేసి కార్బన్ డయాక్సైడ్ గ్రహించి ఆక్సిజన్ విడుదల చేస్తాయని, వర్షపు నీటిని నేలలోకి ఇంకేలా చేస్తాయని, పక్షులు-జంతువులకు నివాసం కల్పిస్తాయని సంస్థ నాయకులు తెలిపారు. "చెట్టు నాటడం ఒక్క రోజు పని కాదు, దాన్ని పెంచడమే నిజమైన పర్యావరణ సేవ" అని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టునైనా నాటి సంరక్షించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, ఇంటి పెరట్లో ప్లాంటేషన్ చేపట్టాలని కోరారు. స్థానిక వాతావరణానికి అనుగుణంగా మొక్కలు ఎంచుకోవడం, తగిన దూరం పాటించడం, క్రమం తప్పకుండా నీరు-ఎరువులు వేయడం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ భాస్కర్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్పోక్స్ పర్సన్ నాగబాబు, కె. కరుణ కుమార్, చింబిలి వివేక్ చౌదరి, మంగపట్నం శ్రీనివాసులు, కదిరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## గుండుమల తిప్పేస్వామి కి రాజ్యసభ టికెట్ రావాలని ప్రత్యేక పూజలు

అమరాపురం జూన్ 5 సీమవార్త



మండలంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి రాజ్యసభ టికెట్ రావాలని కోరుతూ మండల వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో, మసీదుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విశేష పూజలను నిర్వహించారు. అమరాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిడిపి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, డైరెక్టర్ దాదు, మాజీ డీలర్ సిద్దేశ్వరప్ప, క్లస్టర్ కోకన్వీనర్ చెన్నప్ప తదితరులు పూజలు నిర్వహించారు, కనిమే మారమ్మ దేవాలయంలో ఆలదపల్లి మాజీ సర్పంచ్ పాండురంగప్ప, మాజీ ఎంపిటిసి నరసింహప్ప, పంచాయతీ కన్వీనర్ ఎంజారప్ప పి ఆర్ నరసింహమూర్తి చంద్రప్ప తదితరులు విశేష పూ...

## మాజీ ఎమ్మెల్సీ కి రాజ్యసభ సీటు కేటాయించాలని ప్రత్యేక పూజలు



**మడకశిర జూన్ 5 సీమ వార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి రాజ్యసభ ఎంపీ గా అవకాశం రావాలని ప్రార్థిస్తూ శుక్రవారం రోళ్ల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గుండుమల తిప్పేస్వామి అభిమానులతో కలిసి పూజలు నిర్వహించిన మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. ఎస్. గురుమూర్తి. మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలకృష్ణ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దానిలోని భాగంగానే మరొక్కసారి అవకాశం కల్పిస్తే రాజ్యసభ సభ్యుడుగా నియోజకవర్గాన్ని కాక జిల్లా నే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలో అభివృద్ధి సాధించి చూపించాం

**- కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్**

మడకశిర జూన్ 5 సీమ వార్త

కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకుంది. కూటమి పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేసిన విధంగా దాదాపుగా అన్ని హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కిందని కుంచిటి వక్కలుగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశ గా ముందుకు సాగుతోంది. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు

అలాగే రాష్ట్ర భవిష్యత్ నాయకుడు, యావగళం అధినేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతోంది. సంక్షేమం అభివృద్ధి ని ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఇది చూసి ఓర్వలేని వైసీపీ పార్టీ రాష్ట్రంలో వైసీపీ ఉనికి కోసం చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే జాలేస్తుంది. గత వైసీపీ హయాంలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోయింది. అవినీతి పెత్తం దారి వ్యవస్థ పెరిగి పోయింది. ప్రతి ఒక్క శాఖలోనూ అవినీతి రాజ్యం ఏలిన విషయం ప్రజలు ఇంకా మర్చిపోలేదనే విషయం గమనించాలి. ఎక్కడ చూసినా దౌర్జన్యం, రౌడీయిజం రాజ్యమేలింది. సామాన్య ప్రజలు బతికే హక్కును కూడా లేకుండా చేశారు. మరి అలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టిన ఇంకా వైసీపీ పార్టీ కి బుద్ధి రాలేదు. ఇలాంటి దుర్మార్గాలు చూసిన ప్రజలు ఈ వైసీపీ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా వైసీపీ కి బుద్ధిరాలేదు. 11 మంది మీరూ లతో కలిసి ఒక్కరోజు కూడా ఆ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడడానికి కూడా సాహసం చెయ్యని వీరు ఈరోజు కూటమి ప్రభుత్వం మాట్లాడే అర్హత ఆ పార్టీ కి లేదని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఏదో రెండేళ్లు వెన్నుపోటు అని మాట్లాడడానికి మీకు సిగ్గు ఉండాలి అని తెలియ చేస్తున్నా వెన్నుపోటు కేరాఫ్ గొడ్డలిపోటు అని ప్రజల్లోకి వెళ్తే బాగుంటుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పీఠం అడ్డుపెట్టుకొని వేలకోట్లు దోచుకావడానికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ కి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ ప్రభుతంలో దోచిన సొమ్ముతో వైసీపీ పేరు తో పార్టీ పెట్టి కాంగ్రెస్ పార్టీ కి వెన్నుపోటు పొడిచింది మీరు కదా అని అడుగుతున్న, ప్రజల్లో ఆదరణ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఒక కరపత్రిక లాంటి సాక్షి ఉందని కూటమి ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నం చేస్తోంది. గత మీ ప్రభుతంలో ఒక్క డీఎస్సీ నిర్వహించని మీరు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని మీరు , అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిన మీకు



ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. అలాగే టీటీడీ లో కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చెయ్యించి భక్తుల మనోభాలకు విరుద్ధంగా అపవిత్రం చేసి మళ్లీ నీతులు వల్లిస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినా చందంగా ఉంది. కూటమి ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం అభివృద్ధిని చూసి ఓర్వలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మూడు రాజధానుల అంటూ నాటకాలు ఆడింది మీరు కదా, పోలవరం ప్రాజెక్టు ను మూలన పడేసి , అమరావతి పై అక్కసు వెళ్లగక్కి గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రజల ప్రజలపైన 10 లక్షల కోట్లు అప్పు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నిస్తున్న అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పారదర్శకంగా మేఘ డీఎస్సీ నిర్వహించి 15 వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి ఉద్యోగాలు ఇస్తే అది చూసి ఓర్వలేని మీరు దాదాపుగా ఒక సంవత్సరం తర్వాత ఇప్పుడు డీఎస్సీ అక్రమాలు అంటూ నాటకాలు మొదలు పెట్టడం సిగ్గు చేటని అన్నారు . ఇలా చెప్పుకుంటూ పోతే మీ అన్యాయాలు ఒక పుస్తకం కూడా తక్కువ పడుతుందని ఆయన అన్నారు. ఇంక నైనా డైవర్షన్ పాలిటిక్స్ మానేయక పోతే ప్రజలు మీకు రాబోయే ఎన్నికల్లో దేనికంటే ఎక్కువ నష్టపోతారు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

# ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్**

అమరాపురం జూన్ 5 సీమవార్త

మండలంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ నందు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం సన్మాన కార్యక్రమం యందు మండల కేంద్రమైన అమరాపురంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ ఎస్సీ కాలనీలో చదువు పట్ల అవగాహన కల్పించడంతోపాటు డ్రాప్ శాతాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అంటరాని కులంలో ప్రపంచానికి మేధావులు ఉన్నారని అంబేద్కర్ చదువు ద్వారా నిరూపించారని మహనీయులైన అంబేద్కర్, జ్యోతిరావు పూలే, దామోదర్ సంజీవయ్య అడుగుజాడల్లో నడిచి విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచాలని పిలుపునిచ్చారు. ప్రతి కాలనీలోనూ విద్య యొక్క ప్రాధాన్యతను వివరించడంతోపాటు చదువు ద్వారా ప్రపంచాన్ని మార్చే శక్తి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. జులై ఏడో తేదీన ప్రతి గ్రామంలోనూ పండుగ వాతావరణం లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఆవిష్కరణ చేసి జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యను ప్రోత్సహించడానికి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నాగోనపల్లి శివకుమార్ ఎస్సీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించడం అభినందనీయమన్నారు. స్మృతి వనం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ట పథకం ఎస్సీ విద్యార్థులకు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదవడానికి అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విచ్చేసిన ప్రముఖులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్ జన్మదిన



వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పలక ఆంజనేయులు, జిల్లా గౌరవాధ్యక్షులు నరసింహులు, స్మృతి వనం అధ్యక్షుడు శివకుమార్,మాజీ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కెంచప్ప,ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి శివయ్య, నాగభూషణ్, ఎవరెస్ట్ శిఖరం అధిరోహకుడు ఈశ్వర్, నాగేంద్ర,, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ సెకనప్ప, కుమార్, శివరం మూర్తి,

# పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు నిజమైన ఆస్తి హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్

గుంతకల్లు జూన్ 05 సీమా వార్త

గుంతకల్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, అలాగే హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జాతీయ చైర్మన్ నందం నరసింహారావు జన్మదినాన్ని పురస్కరించుకుని సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.
ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలను కూడా స్వీకరించారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, చెట్లు మాత్రమే భూమిపై జీవరాశుల మనుగడకు మూలాధారమని నాయకులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి మాట్లాడుతూ... ప్రపంచం ప్రస్తుతం కాలుష్యం, వాతావరణ మార్పులు, అడవుల నరికివేత వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోందని అన్నారు. ప్రకృతిని కాపాడకపోతే రాబోయే తరాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు, ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యాలయ ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి పెంచాలని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గుత్తా భాస్కర నాయుడు మాట్లాడుతూ.... చెట్లు మనిషికి దేవుడు ఇచ్చిన వరమని అన్నారు. చెట్లు గాలిని శుద్ధి చేయడమే కాకుండా వర్షాలను ఆకర్షించి, భూగర్భ జలాలను పెంచి, ప్రకృతి సమతుల్యతను కాపాడుతాయని తెలిపారు. పర్యావరణాన్ని నాశనం చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఒక చెట్టు నాటడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడటమే అని పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుందని, దీని ప్రధాన ఉద్దేశ్యం పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ, భూమి ఉష్ణోగ్రత పెరుగుదలను నియంత్రించడం అని నాయకులు వివరించారు. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేయడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని, పక్షులు, జంతువులకు ఆశ్రయం కల్పిస్తాయని, నేల తేమను కాపాడి వర్షపు నీటిని భూగర్భంలోకి చొచ్చుకుపోయేలా చేస్తాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభానికి చెట్ల పెంపకమే శాశ్వత పరిష్కారమని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు చేపడుతున్న



హరిత కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, పర్యావరణ పరిరక్షణను ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు.
చెట్టు నాటడం ఒక రోజు పని కావచ్చు... కానీ దాన్ని పెంచడం జీవితకాల సేవ అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ప్రత్యేక సందర్భాలలో మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్పోక్స్ పర్సన్ నాగబాబు, కె. కరుణ కుమార్, చింబిలి వివేక్ చౌదరి, మంగపట్నం శ్రీనివాసులు, కదిరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## నూతన తహసీల్దార్‌గా వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ

టి. సుండుపల్లె, జూన్ 5 సీమ వార్త

మండల నూతన తహసీల్దార్‌గా వేణుగోపాల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ, మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సమర్థవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినీత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మధు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహిద్దాం.





**:- హనుమాన్ శోభాయాత్ర పోస్టర్లు విడుదల.**

**పెనుకొండ జూన్ 5 సీమవార్త.**

హనుమాన్ శోభాయాత్ర 44వ జాతీయ రహదారి వద్ద ఉన్న వైస్ జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు హనుమాన్ శోభాయాత్ర ఆదివారం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని శోభ యాత్ర కమిటీ నాయకులు వేద వ్యాస్, రాము, రవి తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాశి విశ్వేశ్వర ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుకొండలో శోభాయాత్ర కార్యక్రమం చేపడుతున్నామని ముఖ్య అతిథిగా వక్త కరుణాకర్ సుగ్గున హాజరవుతారన్నారు ఈ కార్యక్రమం వై జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు జరుగుతుందని అనంతరం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వక్త కరుణాకర్ సుగ్గన ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారన్నారు అనంతరం మొక్కలు నాటే ప్రక్రియ జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తమిళనాడు, కర్ణాటక , తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తాదులు వస్తున్నారని భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని కావున ఈ కార్యక్రమాన్ని పెనుకొండ ప్రజలు కలిసి జయప్రదం చేయవలసిందిగా హనుమాన్ కమిటీ నాయకులు పేర్కొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర కమిటీ అధ్యక్షుడు వేద వ్యాస్ స్వామి, సెక్రటరీ మురళి, కోశాధికారి మారుతి రెడ్డి, సభ్యులు రాము, రవీంద్రనాథ్, వెంకటరత్నం, త్రినాథ్, యతిరాజ్, శ్రీనాథ్, జయ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, ఉదయభాను, కిరణ్, నారాయణమూర్తి, భాస్కర్ నాయక్, కృష్ణ, శంకర్ రెడ్డి, శ్రీరాములు, రంగనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# మురుగునీరు దాటి దేవుడి దగ్గరికి ఎనుములపల్లి ఆశగా ఎదురుచూస్తోంది.

**ప్రత్యేక రహదారి కోసం మంగళ నారాయణప్ప పోరాటం**


**భక్తి మార్గానికి భద్రమైన దారి - ఎప్పుడు కుదురుతుంది సారూ..?**

**బురదలో భక్తులు -- దేవాదాయ శాఖ అధికారుల నిద్ర..**

**ఎనుములపల్లి హరిహర క్షేత్రానికి దారి చూపమని కలెక్టర్‌కు వినతి**

**పుట్టపర్తి,జూన్05 (సీమవార్త బ్యూరో) :-**

"అయ్యా కలెక్టర్ సారు, ఏడు దేవాలయాలకు సరైన దారి లేదు. భక్తుల కన్నీళ్లకు అర్థం ఇవ్వండి" అంటూ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న ఎనుములపల్లి గ్రామస్తులు మరోసారి అధికారుల ముందు మొరపెట్టుకున్నారు. ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్నది శ్రీ సత్యసాయి బాబా భక్తుడు మంగళ నారాయణప్ప. ఎనుములపల్లిలో ఆంజనేయ స్వామి, నరసింహస్వామి, శివాలయం, వెంకటేశ్వర స్వామి, సత్యమ్మ, అయ్యప్ప స్వామి, నాగుల కట్ట, శ్రీరాముని దేవాలయాలు ఉన్నాయి. కానీ దర్శనానికి వచ్చే భక్తులకు సరైన రహదారి లేదు. ఊరి లోపల ఇళ్ల మధ్య ఉన్న దారిలో సైడ్ కాలువలు లేక వర్షం పడినా, పడకపోయినా ఎల్లప్పుడూ మురుగునీరు ప్రవహిస్తుంది. కర్ర పట్టుకుని వణికే వృద్ధులు, భయంగా నడిచే గర్భిణీలు, ఏడుస్తూ జారిపడే చిన్న పిల్లలు ఇదే మా రోజువారి దృశ్యం. బురదలో నడుస్తూనే దేవుడిని దర్శించుకోవాల్సిన దుస్థితి. ఈ బాధను కళ్లారా చూసిన మంగళ నారాయణప్ప గుడి కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి బాబా బోధించిన సేవా మార్గంలో నడుస్తున్న మంగళ నారాయణప్పకు పదవుల అక్కర్లేదు. గుర్తింపు అక్కర్లేదు. కావలసింది ఒక్కటే - ఎనుములపల్లి ప్రజలు మురుగునీటిలో కాకుండా గౌరవంగా దేవుడి దగ్గరికి వెళ్ళాలి. ఈ సందర్భంగా ఎనుములపల్లి చెరువుకు ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 110లో హరిహర క్షేత్రానికి 30 అడుగుల ప్రత్యేక



రహదారి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సర్వే నంబర్‌లోని కొంతమంది రైతులు స్వచ్ఛందంగా దారి కోసం స్థలం ఇచ్చేందుకు సిద్ధమని చెప్పారని మంగళ నారాయణప్ప తెలిపారు. ఇది ఒక్కరోజు వినతి కాదు. గత ఏప్రిల్ 1న జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎనుములపల్లి వచ్చినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నాగుల కట్ట వద్దే మంగళ నారాయణప్ప వినతిపత్రం సమర్పించారు. "సేవయే సాయి" అంటూ బాబా స్ఫూర్తితో ఏళ్లుగా భక్తుల కోసం పరుగెడుతున్న మంగళ నారాయణప్ప మాటల్లో ఆవేదన స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వం,దేవాదాయ శాఖ అధికారులు కాస్త మనసు పెడితే, రైతులు స్థలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ పవిత్ర క్షేత్రానికి ప్రత్యేక దారి సులభమవుతుంది.

--ఎనుములపల్లి ప్రజల ఆశలన్నీ ఇప్పుడు కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా యంత్రాంగంపై ఉన్నాయి. భక్తికి దారి చూపిస్తారా ?

# వనసంరక్షణ...మన సంరక్షణ

**---- చెట్లు నాటి...పర్యావరణ ముప్పు నుండి కాపాడుకోండి**

**---ఎన్జీఓ ఆధ్వర్యంలో ర్యాలీ**

**----మొక్కలు నాటిన ఎస్సై**

**పెద్దవడుగూరు , జూన్ 5 ( సీమవార్త ):**

సమాజానికి బాధ్యతగా పనిచేయాలని భావించేవారు, వీలైనపుడు ఎక్కడో ఒక చోట మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం మూల నుండి జీవరాశులను రక్షించవచ్చునని ఎస్సై.ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పెద్దవడుగూరు లో ఎన్జీఓ ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై.ఆంజనేయులు,ప్రధాన అతిథిగా ఏపీవో విజయభారతి పాల్గొన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని సుమంత్ ఎన్విరాన్మెంటల్ రూరల్ అగ్రికల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై.ఆంజనేయులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని ప్రజలకు వివరించారు. పర్యావరణ పరి రక్షణ కోసం ఆటవిసంపద పెంచాలని,



విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన కోరారు. భూమిలో కలసి పోని ప్లాస్టిక్ వాతావరణానికి ముప్పు తెస్తుందని, ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడం మంచిదని హితవుపలికారు. సుమంత్ ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు వై. రామాంజనేయులు మాట్లాడుతూ మన నిర్లక్ష్యం వల్ల ఉన్న చెట్లను నరికి, కొత్తగా మొక్కలు నాటకపోవడంతో వాయు కాలుష్యం పెరిగిపోతోందని అకాలవర్షాలు పడుతున్నాయని అన్నారు.ఇప్పటికైనా బాధ్యత తెలుసుకుని అందరూ భారీగా మొక్కలు నాటితే ప్రాణుల మనుగడకు మంచి జరుగుతుందని వివరించారు. ఇంకా జన చైతన్య యువజన సంఘం కార్యదర్శి వెంకటరమణ, వివేకానంద యువజన సంఘం సూర్యనారాయణ, రంగనాథ యువజన సంఘం



రంగనాథ్ తదితరులు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం వల్ల ఎన్నో అనర్థాలు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఇంటిముందు ఒక మొక్క నాటడం అందరి బాధ్యత అని గుర్తుచేశారు.ఉన్న అటవీ సంపద పాడుకాకుండ సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. దాదాపు 200 మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు శ్రీనివాసులు, గిరి ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ వార్డెన్లు ఉమాదేవి, సంజీవరాయుడు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితో మమేకం కండి. ఆరోగ్యవంతులుగా మారండి.

**.... పర్యావరణ దినోత్సవం లో... రాజయోగి భాస్కర్ నాయుడు.**

**అనంతపురం జూన్ 5 సీమ వార్త.**

అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులందరూ ఆరోగ్యంగా ఉండాలంటే గంటసేపు ప్రకృతితో మమేకం కావాలని ఆ సందర్భంలో ప్రణయమం చేస్తూ ఉంటే శక్తివంతులుగా మారతారని తెలియజేశారు భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంగమేష్ చౌదరి సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: టిడిపి నాయకులు

**నల్లమాడ: జూన్05 (సీమ వార్త):**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ కోరారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల అధికారులతో కలిసి టిడిపి నాయకులు మండల కేంద్రమైన నల్లమాడలోని సొసైటీ కార్యాలయం సమీపాన ఉన్న చెత్త సంపద కేంద్ర ఆవరణంలో మొక్కల నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అంజినప్ప తోపాటు టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు మాట్లాడుతూ.. మొక్కలను పెంచడం ద్వారా భావితరాలకు ఉపయోగంగా ఉంటుందన్నారు.దీంతో ప్రకృతి బాగుంటేనే ప్రజలందరూ సంతోషంగా ఆరోగ్యంగా ఉంటారని,ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని,ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజినప్ప,టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుట్ల రవీంద్ర,అరవింద్ బాబు, డైరెక్టర్లు మణికుమారి, నాగేనాయక్,పల్లపు శ్రీరాములు,నల్లోల్ల నాగేంద్ర, ఆటో భాష,పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్, పారిశుద్ధ్య కార్మికులు అలంక నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల నాటిన బిజెపి నాయకులు






**లేపాక్షి జూన్ 5 సీమ వార్త :**

భారత ప్రధాన మంత్రి గా నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి అవుతున్న సంద ర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్య క్షులు టీవీఎన్ మాధవ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి సూచనతో లేపాక్షి మండల అధ్యక్షులు ఎం.నరసింహమూర్తి మండల వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయ కులు, కార్యకర్తలకు అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. శుక్రవారం మండలంలోని పులమతి గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు అమ్మ పేరుతో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ దేవేందర్ అతిథిగా విచ్చేసి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అమ్మ పేరుతో ఒక చెట్టు అనే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ నిర్వహిస్తు న్నారన్నారు.అందులో భాగంగా స్కూల్ వాతావరణంలో మొక్కలు నాటడం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందని అందులో భాగంగా మనం కూడా అమ్మ పేరుతో ఒక చెట్టు నాటడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనందప్ప, మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి ,మహిళ నాయకు రాలు ఉషా, యువ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు రాజు, శ్రీరామ్, మారుతి, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కల నాటిన బిజెపి నాయకులు





**లేపాక్షి జూన్ 5 సీమ వార్త :**

భారత ప్రధాన మంత్రి గా నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి అవుతున్న సంద ర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్య క్షులు టీవీఎన్ మాధవ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి సూచనతో లేపాక్షి మండల అధ్యక్షులు ఎం.నరసింహమూర్తి మండల వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయ కులు, కార్యకర్తలకు అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. శుక్రవారం మండలంలోని పులమతి గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు అమ్మ పేరుతో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ దేవేందర్ అతిథిగా విచ్చేసి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అమ్మ పేరుతో ఒక చెట్టు అనే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ నిర్వహిస్తు న్నారన్నారు.అందులో భాగంగా స్కూల్ వాతావరణంలో మొక్కలు నాటడం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందని అందులో భాగంగా మనం కూడా అమ్మ పేరుతో ఒక చెట్టు నాటడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనందప్ప, మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి , మహిళ నాయకు రాలు ఉషా, యువ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు రాజు, శ్రీరామ్, మారుతి, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL 2013/54348 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881